
సచివాలయ ఉద్యోగాల ప్రత్యేకం
రాష్ట్ర ప్రభుత్వ అధికార చిహ్నాలు
Most important
PDF
Adobe
ఉచిత మెటీరియల్ మీకోసం

## రాష్ట్రభాష: తెలుగు భాష

భారతదేశంలోని అతి ప్రాచీన భాషల్లో తెలుగు కూడా ఒకటి. భారత ప్రభుత్వం తెలుగుతో పాటు సంస్కృతం, తమిళం, కన్నడ భాషలకు 2008లో "ప్రాచీన భాష" హోదా ఇచ్చి గౌరవించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార భాష- తెలుగు. ఆంధ్రప్రదేశ్ తరువాత తెలుగువాళ్ళు ఎక్కువగా తెలంగాణ, యానం (పుదుచ్చేరి), తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్ర, ఒడిశా, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాలలోనూ నివసిస్తున్నారు. తెలుగు మాతృభాషగా కలిగి ఉన్నవారు ప్రపంచ వ్యాప్తంగా ఉన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఎనిమిదిన్నర కోట్ల జనాభాతో తెలుగు భారతదేశంలో అత్యధికంగా మాట్లాడే భాషల్లో (హిందీ, బెంగాలీల, మరాఠీ తరువాత) నాలుగో స్థానంలోనూ, ప్రపంచ వ్యాప్తంగా పదిహేనో స్థానంలోనూ నిలిచింది.

## రాష్ట్ర అధికార చిహ్నం: పూర్ణకుంభం

పూర్ణకుంభాన్ని హిందువులు పవిత్రత, శుభసూచికలకు చిహ్నంగా భావించి పెళ్లిళ్ళు, గృహప్రవేశం మొదలైన శుభకార్యాలకు ఏర్పాటు చేస్తారు. దీనిని మన రాష్ట్ర ప్రభుత్వం అధికార చిహ్నంగా గుర్తించింది. తెలుగువారు ఇంచుమించు ప్రతి శుభకార్యంలోనూ పూర్ణకుంభం (కలశం)ను ఉపయోగిస్తారు.

పూర్ణకుంభం తయారు చేయు విధానం:ఇత్తడి చెంబులాంటి పాత్రలో సగభాగం వరకూ నీటిని నింపి పైభాగంలో కొబ్బరికాయను ముచ్చిక పైకి వచ్చేటట్టు ఏర్పాటు చేస్తారు. చెంబు అంచు చుట్టూ పసుపుతో తడిపిన దారంతో మామిడాకులను కట్టి వేద మంత్రోచ్చారణతో దీనిని రూపొందిస్తారు. పూర్ణకుంభంతో స్వాగత సమయంలో అధిపతులను ఆహ్వానం పలుకుతారు.

## రాష్ట్ర క్రీడ: కబడ్డీ

ప్రతి గ్రామీణ ప్రాంతంలో కనిపించే క్రీడ కబడ్డీ. దీనిని మన రాష్ట్ర ప్రభుత్వం అధికార క్రీడగా గుర్తించింది. కబడ్డీ క్రీడను మన రాష్ట్రంలోనేకాక పంజాబ్ రాష్ట్రం కూడా అధికార క్రీడగా గుర్తించింది.

www.shineindiarktutorial.com

### రాష్ట్ర జంతువు: కృష్ణజింక

పొడవాటి మెలికలు తిరిగిన కొమ్ములు కలిగి వివిధ వర్ణపు మచ్చలు కలిగి అందంగా కనిపించే జంతువు కృష్ణ జింక. దీనిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర జంతువుగా గుర్తించింది. దీని శాస్త్రీయనామం ఏంటిలోప్ సెర్వికాప్రా.

### రాష్ట్ర నృత్యం: కూచిపూడి నృత్యం

ప్రతి తెలుగువాడూ మన నృత్యం అని గర్వంగా చెప్పుకోవలసిన నృత్యం కూచిపూడి నృత్యం. ఈ నృత్యం మన కృష్ణా జిల్లాలోని కూచిపూడి అనే గ్రామంలో ఉదయించింది. ఆ గ్రామం పేరు మీదే దీనికి కూచిపూడి నృత్యం అనే పేరు వచ్చింది. ప్రాచీన కాలం నుండి ఇది ఉన్నా అంతగా ప్రాచుర్యం పొందలేము. కేవలం దీనిని దేవాలయాల్లో మగవారు మాత్రమే ప్రదర్శించేవారు. అయితే 15వ శతాబ్ది కాలంలో సిద్ధేంద్ర యోగి కొన్ని మార్పురు చేసి ఆడవారు ఈ నృత్యాన్ని చెయ్యవచ్చుని చాటిచెప్పాడు.

### రాష్ట్ర వృక్షం: వేప చెట్టు

ప్రతి పల్లెలోనూ కనపడే చెట్టు వేప. ఎన్నో ఔషధ గుణాలు కలిగిన ఈ చెట్టును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర వృక్షంగా గుర్తించింది. దీని శాస్త్రీయ నామమ: అజడిరక్త ఇండికా.

### రాష్ట్ర పక్షి: రామ చిలుక

రామ చిలుక అనేది రోలర్ కుటుంబానికి చెందిన ఒక పక్షి. ఈ పక్షిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర పక్షిగా గుర్తించింది. దీని శాస్త్రీయ నామము **సిట్టకులా క్రమేరి (Psittacula Krameri)**

### రాష్ట్ర పుష్పం: మల్లెపువ్వు

మల్లెపువ్వు వేసవిలో అన్నిచోట్లా కనిపించే పుష్పం. ఈ పుష్పాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర పుష్పంగా గుర్తించింది. ఈ పుష్పం శాస్త్రీయ నామం **జాస్మినం అఫిషినేల్ (Jasminum Officinale)** ఈ పుష్పం తెలుపు రంగులో చాలా అందంగా కనిపిస్తుంది.

### రాష్ట్ర జలచరం: డాల్ఫిన్

డాల్ఫిన్ (Dolphin) ఒక రకమైన సముద్రపు నీటిలో మరియు నదీ జలాల్లో నివసించే క్షీరదం. ఇవి యూథిరియాలోని సిటేషియా క్రమానికి చెందిన జంతువులు. వీటికి తిమింగళాలకు దగ్గర సంబంధం ఉంది. డాల్ఫిన్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర జలచరంగా గుర్తించింది.

### రాష్ట్ర ఫలం: మామిడి

రాష్ట్రంలో చాలా జిల్లాల్లో మామిడిని విస్తారంగా పండిస్తారు. దీన్ని రాష్ట్ర ఫలంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. మామిడి శాస్త్రీయ నామం మాంజిపెరా ఇండికా. 2017, మే 3న మామిడికి భౌగోళిక గుర్తింపు లభించింది.

www.shineindiarktutorial.com


Shine India - RK Tutorial
SUBSCRIBE